నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

గురువారం 16 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 16, 2023

MAHABUBABAD

పేజీలు : 12
PAGES




# వెలుగు దివ్వెల తెలంగాణ

## తొమ్మిదిన్నరేళ్లుగా నిరంతర విద్యుత్ సరఫరా

- వ్యాపార, వాణిజ్య రంగాల్లో సుస్థిరత
- మస్తుగా ఉపాధి.. పేదల కుటుంబాల్లో వెలుగులు
- ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు కష్టాలు వర్ణనాతీతం
- చిరు వ్యాపారుల ఆర్థిక స్థితి విచ్ఛిన్నం.. ఇన్వర్టర్లు, జనరేటర్ల కొనుగోళ్లతో అప్పలపాలు.. కరెంటు లేక వ్యాపారం నడువక అష్టకష్టాలు
- అప్పుడు కరెంటు ఉంటే వార్త.. ఇప్పుడు కరెంటు పోతే వార్త
- సొంత రాష్ట్రంలో విద్యుత్ కష్టాలు తీర్చిన సీఎం కేసీఆర్
- పక్కా ప్రణాళికతో నిత్యం కరెంటు సరఫరా

2లో

తొమ్మిదిన్నరేళ్లుగా నిరంతర విద్యుత్ సరఫరాతో తెలంగాణ వెలిగిపోతున్నది. వ్యాపార, వాణిజ్య రంగాలు కుదురుకున్నాయి. ఫలితంగా మస్తుగా ఉపాధి దొరుకుతున్నది. పేదల కుటుంబాల్లో వెలుగులు నిండుతున్నాయి.. కానీ ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు కష్టాలు అంతా ఇంతా కాదు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా కోతలే.. కోతలే.. విద్యుత్ లేక వ్యాపారాలు నడువక చిరు వ్యాపారులు అష్టకష్టాలు పడ్డారు. ఇన్వర్టర్లు, జనరేటర్ల కొనుగోళ్లతో అప్పులపాలయ్యారు. పాలకుల చేతకానితనంతో పరిశ్రమలకు పవర్ హాలీడేలు ప్రకటించేవారు. అప్పుడు కరెంటు ఉంటే వార్త.. ఇప్పుడు కరెంటు పోతే వార్త.. సొంత రాష్ట్రంలో ఇంతలా మార్పునకు సీఎం కేసీఆర్ ముందుచూపే కారణం. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం నుంచే పక్కా ప్రణాళికతో 24గంటల పాటు మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తుండడంతో అన్ని రంగాల్లో అభివృద్ధి ఉరకలు వేస్తున్నది. - వరంగల్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



మంత్రి ఎర్రబెల్లికి గొర్రెపిల్లను బహూకరించి గొంగడితో సత్కరిస్తున్న గొల్లకురుమ సంఘాల నాయకులు

# మోసకారి కాంగ్రెస్..

‘కాంగ్రెస్ పాలనలో వృత్తిదారులు అనేక ఇబ్బందులుపడ్డరు.. గొల్లకురుమల సంక్షేమాన్ని నాటి పాలకులు పట్టించుకోలేదు.. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నరు...’ అని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం పాలకుర్తిలోని బషారత్ గార్డెన్‌లో నిర్వహించిన గొల్లకురుమల నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు గొల్లకురుమలు ఒగ్గుడోలు విన్యాసాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలన అవినీతి, కుంభకోణాలకు నిలయమన్నారు. ప్రజల ఆకాంక్షలకనుగుణంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, గొల్లకురుమలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు సబ్సిడీపై జీవాలను పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

-పాలకుర్తి రూరల్, నవంబర్ 15

## బీఆర్ఎస్ పాలనలోనే సంక్షేమ పథకాలు

- గొల్ల కురుమలకు సబ్సిడీపై జీవాలు పంపిణీ
- వృత్తిదారుల ఆర్థికాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి
- వ్యవసాయరంగానికి నిరంతర ఉచిత విద్యుత్
- పాలకుర్తి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు
- ఓటుతో విపక్షాలకు గుణపాఠం చెప్పాలి
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- గొల్లకురుమల ఆత్మీయ సమ్మేళనంలో పాలకుర్తి అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి

- వివరాలు 12లో



పాలకుర్తిలో జరిగిన నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన గొల్లకురుమలు

## బీఆర్ఎస్‌తోనే మహిళలకు భరోసా

- మూడుగంటల కరెంటు చాలు అన్నోడు.. తులం బంగారం ఇస్తనంటే నమ్ముతరా?
- గిరిజనులు సీఎం కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకోవాలి
- బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్

12



కురవి: అయ్యగారిపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

## కాంగ్రెస్‌కు ఓటేస్తే అంధకారమే..

- స్వరాష్ట్రంలో పండుగలా వ్యవసాయం
- అధికారంలోకి రాగానే రూ.400 గ్యాస్ సిలిండర్
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

12



గ్యాస్ సిలిండర్‌తో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## బరిలో 26 మంది..

- జిల్లాలో రెండు నియోజకవర్గాలకు తేలిన లెక్క
- మహబూబాబాద్‌లో 12 మంది, డోర్నకల్‌లో 14 మంది ..
- ఉపసంహరించుకున్న ఆరుగురు అభ్యర్థులు

2